1993 నుంచి 2013 వరకు వెలువడిన **నడుస్తున్న చరిత్ర** కు నేటి రూపం


సంపుటి : 9
సంచిక : 8,9
పుటలు : 52
రు. 25లు
ISSN NO: 2582-8738
యు.జి.సి. గుర్తింపు పొందినది


తెలుగుజాతి పత్రిక

# అమ్మనుడి

నుడి నాడు నెనరు

అక్టోబరు/నవంబరు 2023



ఆచార్య తుమ్మపూడి కోటేశ్వరరావు మరణంతో
తెలుగులో తాత్విక స్థాయి విమర్శల లోటు ఏర్పడింది.
కనుమరుగు 24 ఆగస్టు, 2023



తన ఆత్మాహుతితో భాషాప్రాతిపదికపై రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియను
త్వరితం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు
కనుమరుగైన తేదీ: 15.డిసెంబరు 1952





## జాతీయత - ఉపజాతీయత: జస్టిస్ వి.ఆర్.కృష్ణయ్యర్

# తెలుగు భాషోద్యమకారుడు డా.సామల రమేష్‌బాబుకు
# ఆచార్య గంగప్ప స్మారక సాహితీ పురస్కారం

## గుంటూరు శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం, అన్నమయ్య కళావేదికపై
## 6-11-2023న జరిగిన కార్యక్రమ దృశ్యాలు

వివరాలు 6 వపేజీలో...

















తెలుగుజాతి పత్రిక

# అమ్మనుడి

సంపాదకుడు : డా॥ సామల రమేష్‌బాబు 9848016136

తోడ్పాటు : డా॥ గారపాటి ఉమామహేశ్వరరావు, డా॥ వెన్నిసెట్టి సింగారావు, డా॥ సుందర్ కొంపల్లి, రహ్మానుద్దీన్ షేక్, సరస్వతుల రామనరసింహం(సరసి), తమ్మా శ్రీనివాసరెడ్డి

అక్టోబరు/నవంబరు 2023




- తెలుగు అభివృద్ధి, సాధికారతల కోసం...
- తెలుగు భాషోద్యమ నిర్మాణం కోసం...
- ఆంధ్ర, తెలంగాణ, ఇతర రాష్ట్రాలు, విదేశాల్లోనూ ఉన్న తెలుగువారి కోసం...

### లోపలి పుటలలో....


| | | | |
|---|---|---|---|
| శ్రద్ధాంజలి | తాత్విక విమర్శక రచయిత .. | రాచపాళెం చంద్రశేఖర రెడ్డి | 07 |
| భాషాపరిరక్షణ | తెలుగుభాషా డాక్యుమెంటేషన్. | రహ్మానుద్దీన్ షేక్ | 09 |
| ప్రసంగపాఠం | పాఠ్యప్రణాళిక సమస్యలు... | రమేష్ పట్నాయక్ | 11 |
| ప్రసంగపాఠం | పాఠశాల విద్యారంగం... | వి.బాలసుబ్రహ్మణ్యం | 13 |
| ప్రసంగపాఠం | ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యారంగం.. | కె.యస్.లక్ష్మణరావు | 16 |
| ప్రసంగపాఠం | ప్రభుత్వ పాఠశాలలో... | గుంటుపల్లి శ్రీనివాస్ | 17 |
| పరిశోధనా పత్రం | నీళ్ళు కళల పరిమళం..... | శ్రీనివాస్ అంకె | 20 |
| పరిశోధనా పత్రం | బహుప్రకార సహజ భాషా ప్రకియ... | కటికెల శ్రీహర్ష కిషోర్ | 25 |
| పరిశోధనా పత్రం | సంచారజాతి ఏనాదులు | పప్పుల వెంకటరమణ | 27 |
| పరిశోధనా పత్రం | మాండలికాలను...... | టేకుమళ్ళ వెంకటప్పయ్య | 29 |
| పరిశోధనా పత్రం | స్వభాష.... | శివయ్య రాజులపాటి | 31 |
| చరిత్ర పుటలనుండి | జాతీయత-ఉపజాతీయత | జస్టిస్. వి.ఆర్.కృష్ణయ్యర్ | 34 |
| | చంద్రిక కథ | సుబ్రమణ్యభారతి-బంగోరె | 42 |
| సాహిత్య రంగం | హర్షణీయం..... | మధురాంతకం నరేంద్ర | 44 |
| వారసత్వ సంపద | శంకరన్ గారి తరం-3.... | 'శక్తి' శివరామకృష్ణ | 46 |
| పుస్తక సమీక్ష | కలం యోధుడు..... | 'ఆరా' | 48 |
| వెలిసిపోతున్న పదాలు | అర్భత్తుల న్యాయం | జి.వి.పూర్ణచందు | 49 |
| కవితలు: | బండి చక్రం, | నాంపల్లి సుజాత | 19 |
| | పోస్ట్‌మ్యాన్ | గోపి | 50 |


| ముఖచిత్రం, | కార్టూన్లు | ఫోటోలు | కంప్యూటర్ |
|---|---|---|---|
| చిదంబరం రావు | సరసి, శేఖర్ | రాజేంద్ర | యన్.రాజారావు |

ammanudi.org వలగూటిలో అమ్మనుడి పాత సంచికలను చదువగలరు

**రచనలను, వార్తలను, వాట్సాయాప్‌లో పంపవద్దు:** 'అమ్మనుడి'లో ప్రచురణకై వార్తలు, ఫోటోలు, రచనలను కొందరు వాట్స్‌యాప్(WhatsApp) లో పంపుతున్నారు. వాటిని ప్రచురణకు స్వీకరించలేము. దయచేసి కొరియర్‌లో / రిజిస్టర్డ్ పోస్టులో, లేదా **editorammanudi@gmail.com** కు పంపించండి. - సంపాదకుడు

### రచయితలకు సూచనలు

తెలుగు భాష, సాహిత్యం,సాంస్కృతికతలతో పాటు తెలుగువారి చరిత్రకూ, సంస్కృతికీ, సాధికారతకూ, ప్రగతికీ చెందిన సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై రచనలకు స్వాగతం. రచనలను వ్యాసం, కథ, వచన కవిత, పాట - ఏ రూపంలోనైనా పంపవచ్చు.

1. వ్యాసాలు, కథలు ముద్రణలో 1 నుండి 3 పుటలకు మించకూడదు. కవితలు 20 నుంచి 30 పంక్తులకు మించకూడదు. విమర్శలు విషయం పైనే ఉండాలి. వ్యక్తులపై గురిపెట్టి చేయరాదు. సరళమైన తెలుగులో వ్రాయాలి.

2. రచనలను యూనికోడ్‌లో గాని, అనుఫాంట్స్‌లో గాని టైప్ చేసి పి.డి.ఎఫ్ మరియు పి.ఎం.డి. రెండింటిలోనూ పంపాలి. లేదా ఎ4 సైజు కాగితంపై వ్రాసి, స్కాన్‌చేసి *editorammanudi@gmail. com* కు పంపాలి. కొరియర్ / రిజిస్టర్డ్ / సాధారణ పోస్టులో కూడా పంపవచ్చు.

3. రచనతో పాటు పోస్టల్ చిరునామా, ఫోన్ నంబరు, ఉంటే ఇ-మెయిల్ చిరునామా కూడా ఇవ్వాలి. ఈ వివరాలు లేని రచనల్ని తీసుకోలేము.

**4.** హామీపత్రం తప్పనిసరి: **రచన సొంతమేనని, ఇతర పత్రికలకుగాని, ఇంటర్నెట్ పత్రికలకుగాని పంపలేదని, ఇంతవరకు ఎక్కడా ప్రచురణ కాలేదని హామీ పత్రాన్ని తప్పనిసరిగ రచనతో జోడించాలి. హామీ పత్రంలేని రచనలను, ముందుగా సామాజిక మాధ్యమాల్లో పెట్టిన రచనలను ప్రచురణకు స్వీకరించలేము.**

**5.దయచేసి ప్రచురణ కోసం పంపే రచనలను, వార్తలను ప్రతి నెల 15వ తేదీలోపుగా మాకు చేరునట్లు పంపండి. 20వ తేదీ దాటిన తరువాత చేరే వాటిని వెంటనే పరిశీలించడం వీలుకాదు. వ్యాసాలను ప్రచురించడానికి కనీసం 1-2 నెలల వ్యవధి పట్టవచ్చు.**


రచనలు, ఉత్తరాలు పంపుటకు చిరునామా:

సంపాదకుడు: **అమ్మనుడి**, జి-2, శ్రీ వాయుపుత్ర రెసిడెన్సీ, హిందీ కళాశాల వీధి, మాచవరం,విజయవాడ-520004.

సంపాదకుడు : *9848016136* *e-mail* : editorammanudi@gmail.com



రచయితల అభిప్రాయాలు వారి స్వంతం. వారితో పత్రిక యాజమాన్యం, సంపాదకుడు ఏకీభవించవలసిన అవసరం లేదు.

తెలుగుజాతి పత్రిక

# అమ్మనుడి

నుడి నాడు నెనరు మాసపత్రిక

చందా వివరాలు: జీవిత చందా: రూ.5000

4 సం॥: రూ.1000, 1 సం॥ :రూ.300

ఎం.ఓ. లేదా తెనాలిలో చెల్లునట్లు బ్యాంకు చెక్కు లేదా డి.డి.ని **'తెలుగుజాతి'** పేర పంపాలి.

## బ్యాంక్‌ఖాతా, ఫోను వివరాలు

ఆన్‌లైన్ ద్వారా చందాను పంపేవారు NEFT / RTGS ద్వారా **'తెలుగుజాతి'**–యాక్సిస్ బ్యాంకు, తెనాలి శాఖకు పంపాలి.

**TELUGU JAATHI - AXIS BANK, TENALI**

అక్కౌంట్ నెం. **914020020387880**

**IFSC Code : UTIB0000556**

Telugu Jaathi
+91 94929 80244

9492980244@okbizaxis

ఈ **QR**కోడ్‌ను స్కాన్ చేసి లేదా **QR**కోడ్ క్రింద ఇచ్చిన యుపిఐ ఐడి నెంబరుకు మీరు విరాళాలు, చందాలు పంపవచ్చును.

ఆన్‌లైన్‌లో చందాను పంపేవారు వెంటనే ఇంటినెంబరు, వీధి పేరు, పోస్టాఫీసు, ఊరిపేరు, పిన్‌కోడ్ నెంబరుతో సహా తమపూర్తి చిరునామాను, ఫోన్‌నెంబరు, మెయిల్‌ఐడి తదితర వివరాలను జాబు ద్వారా తెలుపగలరు.

**94404 48244** లేదా **94929 80244** ఫోన్‌కు సందేశం గాని, వాట్స్‌యాప్ ద్వారా గాని తెలుపగలరు.

చందాలు పంపడం, దానికి సంబంధించిన ఉత్తరప్రత్యుత్తరాలకు చిరునామా

**డా॥ సామల లక్ష్మణబాబు,** ప్రచురణకర్త, 'అమ్మనుడి'
8–386, జీవక భవనం, అంగలకుదురు పోస్టు, **తెనాలి,**
గుంటూరు జిల్లా – 522 211.
ఫోన్ : 94404 48244, 94929 80244,
ఇ–మెయిల్ : ammanudi2015@gmail.com

## చందాదారులకు సూచనలు

1. చందా కాలం, ముగింపు తేదీ– పత్రిక కవరుమీద మీచిరునామా పై భాగంలోనే ఉంటుంది. గమనించండి.
2. చందా కాలం ముగిసిపోయిన తర్వాత పత్రిక పంపబడదు. దయచేసి వెంటనే చందా పైకం పంపి, చందాను కొనసాగించుకోగోరుతున్నాము.
3. చందా పూర్తయ్యేందుకు ఒక నెల ముందే దయచేసి మీ చందాను పంపించండి.
4. మీ ఇంటి నెంబరుతో సహా పూర్తి చిరునామాను, పిన్‌కోడ్ నెంబరుతో సహా తెలియపరచాలి. మీ ఫోన్ నెంబరును, వుంటే మీ మెయిల్ ఐడి ని తెలుపండి.
5. మీ చిరునామా మారినట్లయితే దయచేసి వెంటనే తెలియజేయండి.
6. 'అమ్మనుడి' పత్రికను చందాదారులకు మాత్రమే పోస్టులో పంపించగలము. బయట ఎక్కడా అంగళ్లలో అమ్మకమునకు పెట్టడంలేదు. కనుక కావలసినవారు దయచేసి చందాదారులుగా చేరవలసిందిగా కోరుతున్నాము. చందాదారులు కోరినట్లయితే ఆన్‌లైన్‌లో కూడా పత్రికను పంపగలము. మీ ఇ–మెయిల్ ఐడిని తప్పక తెలియజేయండి.

గమనిక

పత్రికకు చందాదారులుగా చేరినవారి రచనలను తప్పనిసరిగా ప్రచురిస్తామనే హామీ ఏమీలేదు. ఏ రచనలను ప్రచురించాలో ఎంపిక చేసే బాధ్యత కేవలం పత్రిక సంపాదకుడిదే. దయచేసి ఎవ్వరూ వత్తిడి తేవద్దు. –ప్రచురణకర్త

## ప్రోత్సాహకులుగా చేరండి

రు. 10,000/–లు, ఆపైన– విరాళంగా పంపి, 'తెలుగుజాతి ట్రస్టు'కు ప్రోత్సాహకులుగా మాతో చేరి సహకరించగోరుతున్నాము. అట్టి 'ప్రోత్సాహకులకు' పత్రికను శాశ్వతంగా పంపుతూ, ట్రస్టు ప్రచురించే ఇతర పుస్తకాలను కూడా వారికి సాదరంగా పంపగలము. దయచేసి మీరు ప్రోత్సాహకులుగా చేరి మా కృషికి తోడ్పడగోరుతున్నాము.

## తెలుగుజాతి(ట్రస్టు) ప్రచురణ

పప్పుల వెంకటరమణ
9491811710

# సంచారజాతి ఏనాదులు - సాంఘిక జీవనం

ఏనాదులు ఒక సంచార గిరిజన తెగకు చెందిన ప్రజలు. ఏనాది కులము ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల జాబితాలో 32వ కులము. నల్లమల అడవుల నుంచి నెల్లూరు సముద్రతీరము వరకు, చిత్తూరు జిల్లాలో విస్తరించిన ఏనాదులు సామాజిక పరిణామములో సేకరణ కొరకు అడవులలో జీవిస్తూ అటవీ ఫలసాయం ఆధారంగా బతుకు జీవనం చేస్తూ, కాలక్రమేణా మారుతున్న జీవన వైవిధ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అడవులకు దగ్గరగా గ్రామాలను ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్న గిరిజన జాతి. వీరు ఈనాటికి సమాజాభివృద్ధికి దూరంగా సంచారజాతిగా ఉన్నారు.

తెలుగు భాషలోని చాలా పదాల లాగే ఏనాదులు అనేది ఒక సంస్కృతపదం నుండి పుట్టిన పదంగా తెలుస్తున్నది. కానీ దీనిపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఈ పదాన్ని రెండు విధాలుగా అర్థం చేసుకోవచ్చు. ఏనాది అనేది అనాది యొక్క శబ్ద రూపాంతరం కావచ్చు. అనాది అనగా ఆది లేనిది, అంటే మొదలు లేనిదని అర్థం. అంటే అప్పట్లోని మిగతా తెగలవారికి వీరి యొక్క మూలం తెలిసి అలా వ్యవహరించి ఉండవచ్చు. ఒక విధంగా వీరు పురాతనమైనవారు అని అర్థం వస్తుంది.

యానాదుల ఆహారపు అలవాట్లను బట్టి మరియు వృత్తులను బట్టి వారిని నాలుగు రకాలుగా వర్గీకరించిరి. మంచియానాదులు లేదా రెడ్డియానాదులు, అడవియానాదులు, పాకీయానాదులు, చల్లయానాదులు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో వీరి జనాభా 5,37,808.

ఏనాదులు చిన్నచిన్న గుడిసెలలో నివసింతురు. సామాన్యంగా ఆ గుడిసెలు రెండు మూడు గజముల మధ్య కొలతలు గలవిగా ఉండును. తెల్లవారుజాముననే వేటకు పోవుదురు. సాయంకాలము నాలుగైదు గంటలకు తిరిగి వస్తారు. వేటకు పోయినప్పుడు వారి గుడిసెలలో పదార్థములు ఏమి కనపడవు. మట్టిముంతలు, చేటలే కనిపించును. గుడిసెలలో జానెడు లోతున మంచి ఇసుక ఉంచుదురు. మెత్తదనం కోసం చేర్చినట్టు తెలుసుకొనవచ్చును. ఆ ఇసుకను తొలగించి చూడగా అడుగున నేలలోనికి పెద్ద పెద్ద కుండలు పాతియుండును. వాని మూతులపై కొయ్యచెక్కలు గాని, సీసా రేకులు గాని మూసి, మీద ఇసుకను కప్పుదురు. సామాగ్రి ఆ కుండలలో నుండును. చిరకాలాభ్యాసం ఏ విద్యలో అయినను చురుకును కలిగించును కదా! మోసగించటంలో ఏనాదులకు చురుకు ఎక్కువ.

వీరు కూలి నాలి చేసుకుని జీవించుటకు సాధారణంగా అంగీకరింపరు. వేటయే ప్రధాన జీవనాధారము. నక్కవేట నేర్చిన గాని పెళ్లి చేసుకోరాదు. పెండ్లికిముందు పెండ్లికొడుకు వేటాడి నక్కనుతెచ్చి దాని మాంసంతో కులము పెద్దలకు విందు చేయవలెను. స్త్రీకి యుక్త వయసు వచ్చిన తరువాతగాని వివాహము జరగదు. పెళ్లాడుటలో పిల్లదే స్వాతంత్రము గాని తల్లిదండ్రుల యంగీకారముతో పనిలేదు. స్వయంవరం వంటిదే. ఆలుమగలు చెట్టపట్టుకుని మండలాకారముగా నృత్యం చేయుట పెండ్లికి ప్రధానతంతు. స్త్రీ యెన్ని వివాహములైన చేసుకోవచ్చును. ఒక మగని విడిచి మరియొకని పెండ్లాడినా నింద పురుషునికిగాని స్త్రీకిగాదు. ఆలిని తిన్నగా నడుపుకోలేక పోయినాడని కులమువారు గర్హింతురు. వ్యభిచారము మిక్కిలి నింద్యము. స్త్రీ కంటే పురుషునికి మిక్కిలి నింద్యము. పురుషుడు తప్పుగా ప్రవర్తించినట్లు తెలిసినచో స్త్రీ మిక్కిలి గోలచేసి వానిని విడనాడును. ఒక పెండ్లామున్నను మరొకరిని పెళ్లి చేసుకోవచ్చును. శవమును దహింతురు. కులమువారందరూ త్రాగి సహభోజనం చేయుట వీరి దైహికకర్మము. గ్రామముల మూలమున కంటే అడవుల మూలమున వీరికి ఎక్కువ జీవనము జరుగును.

నేర్పుతో త్రాచుపాములను పట్టి గరళము పిండుదురు. తేనెతుట్టెలను సులువుగా పట్టగలరు. పొడుగాటి గడకు చివర గుడ్డపీలికలుకట్టి నిప్పు ముట్టించి తేనెతుట్టె దగ్గరగా పట్టుదురు. ఆ సెగకు, ఆ పొగకు తేనెటీగలు ఉక్కిరిబిక్కిరి అయి చెల్లాచెదురుగా పారిపోవును. మరి కొంతసేపటికి ఆ తేనెను సులభముగా తెచ్చుకుందురు.

ప్రొద్దున్న వేటకు వెళ్లి తొమ్మిది పది గంటలు అయ్యేసరికి చల్లని ఆహారము భుజింతురు. అది ఏదనగా ఆరబండిన రక్కెసపండ్లు నూగురాల్చి 15 నుండి 20 వరకు తిందురు. ఎండవేడిమిని రానీయదట. చల్లగాఉండి ఓపికనిచ్చునట. వడదెబ్బ తగిలినవారికి ఈ ఆహారమునే పెట్టుదురు. ప్రసవించిన నాటినుండి కూడా స్త్రీ పనీపాటులు చేసుకొనును. పిల్ల ఒడిలో నుండును. ప్రసవించిననాడు బాలింతరాలు కుంకుడు వేళ్ళు నమలవలెను. అదే వారికి ఔషధము. కారుచేదుగా నుండు కుంకుడువేళ్ళను నమలగలుగుటకు వెర్రి తీపిగానుండు గురివింద ఆకును కూడా తోడు చేయుదురు.

ఏనాదులు ఎలుకలు, ఉడుతలు, పాములు మొదలు వాటిని పట్టడంలో నిష్ణాతులు. వేసవి కాలమందు ఎలుకలవేటలో ఎక్కువగా పాల్గొందురు. బహుచాతుర్యముతో ఎలుకలను పట్టుదురు. పొలములలో వాటి కన్నములను గుర్తించి తవ్వి కుంచెడు రెండు కుంచములుగా ఆ కన్నముల నుండి ధాన్యమును సంపాదించుదురు. గ్రామాలలో రైతుల పొలాలలో కూలికి ఎలుకలు పడుతూ కొంతమంది జీవిస్తున్నారు. ఈతాకులను చాపలుగా అల్లి అమ్ముదురు. నేలగుమ్ముడు, భూశర్కర, ఈశ్వరి మొదలగు ఔషధములు కోరిన వారికి తవ్వి తెచ్చి కొంచెం విలువకే అమ్ముదురు. వసంతఋతువులో తేనె, మైనము, తుమ్మబంక అమ్ముదురు. అద్దపు పెంకులు విరిచి తామే క్షవరము చేసుకొందురు. పురుషుడు ఎంత పాటుపడునో స్త్రీ కూడా అంతే పాటుపడును. స్త్రీకి నాజూకుతనం లేదు. కాబట్టి పురుషునకు కొదిగియుండును. బ్రాహ్మణుల ఇళ్లలో సంతర్పణలు జరిగితే ఆ ఆకులలోని ఎంగిళ్లు తిందురు. పారవేసిన కూరలు, వగైరాలు గారెలవలే చేసి ఎండించి దాచుకొని అప్పుడప్పుడు ఉపయోగించుకొందురు.

ధనము దాచుకొనుట వలన ప్రయోజనము వారెరుగరు. ధనం దాచుకోరు. త్రాగుడుకై వెచ్చింతురు. నక్కలు దొరకనిచో నక్కలమ్మకు జాతర చేయుదురు. తప్ప త్రాగి చిందులు వేయడమే జాతర. వివిధ పురాణ పాత్రలు కూడా ధరిస్తారు ఏనాదులు ːరంగముః అనే దైవచింతనతో వారి పూర్వీకుల లేదా బాధిత పెద్దల ఆత్మలను లేదా వారు కొలిచే కులదైవాన్ని ఆవాహన చేసుకుని నిజాన్ని నిక్కచ్చిగా చెప్పగలరు. ఉదాహరణకు ఏదైనా వస్తువుపోయినా, కనిపించకుండాపోయినా, ఇంటిబాధలకీ, చీడపీడలకు కులదైవం ఎదుట దీపాన్ని వెలిగించి డప్పుకొడుతూ, వాయిద్యంచేస్తూ, నృత్యంచేస్తూ వారిజాడ తెలుసుకుంటారు. దెయ్యాలంటే యానాదులు భయపడిపోతారు. వీరి మాతృభాష తెలుగు అయినప్పటికీ సరిగా మాట్లాడలేరు. తురకము కలియనే కలవదు. సంస్కృతమును చేరదు. ఎరుకలవారి వలె వీరికి అరవపు సంబంధము అంతగా లేదు. ఉచ్చారణలో పదములు మిక్కిలి కుదిరించబడును. కడపటి అక్షరం ఒకటి రెండింటికి ప్లుతస్వరం కలుగును. వీరిభాష భాషాతత్వ పరిశోధకులకు కొన్ని రహస్యములను తెలుపును. యానాదులు లిఖితభాషను నేర్చుకోవడంలో చొరవ చూపకపోవడం వల్ల వారు మిగిలిన సమాజంలో అభివృద్ధి చెందుతున్న దశను అందుకోలేకపోతున్నారు.

యానాదుల సంప్రదాయ విజ్ఞానాన్ని గుర్తించవలసిన బాధ్యత ప్రజలు, ప్రభుత్వంపై ఉన్నది. చదువుకున్న యానాదులు చైతన్యవంతులై ఈ వివరాలు తెలుసుకొని అటు ప్రభుత్వం ఇటు తమ సమాజంలో మార్పు కోసం కృషి చేయాలి. చట్టాలు, సాంఘిక భద్రతకు పథకాల అమలు, వారి సమాజంలో మార్పు సమన్వయంతో సాధించుకోవడానికి అందరూ వయోజనులను ఓటర్లుగా నమోదు చేసుకొని సంఘటితశక్తితో పనిచేయడం యానాదుల మనుగడకు అత్యవసరం.

ఒక యానాదికి, భూస్వామికి మధ్య జరిగిన సంఘర్షణను డాక్టర్ కేశవరెడ్డి ːచివరి గుడిసెః నవలలో చిత్రించారు. ప్రసిద్ధ పరిశోధకులు వెన్నెలకంటి రాఘవయ్యగారు యానాదులపై చేసిన పరిశోధనకు గుర్తింపుగా ఆయనను ːయానాది రాఘవయ్యగాః పిలుస్తారు. ఎన్. విజయరామరాజు ːయానాదుల దిబ్బః అనే కథ రాసి ప్రసిద్ధి పొందిరి.

ఈ విధంగా సమాజానికి దూరంగా అనాగరిక జీవనం సాగిస్తున్న ఆదిమ సంచారజాతి ఏనాదులు.

**ఆధార గ్రంథములు:**

1.యానాదుల సామాజిక ఆర్థిక పరిస్థితులు
– డాక్టర్ పి. శివరామకృష్ణ , 2014.
2. వ్యాస మంజరి – వేటూరి ప్రభాకర శాస్త్రి గారు, మణిమంజరి ప్రచురణలు, హైదరాబాద్– 1988.
3. జానపదం – జనపదం – యానాదితెగ జీవన విధానం
– శ్రీ భోజన్న.
4. తెలుగు జాతికి ఆద్యులు యానాదుల భాషా సాహిత్య సర్వస్వం
– శ్రీ కత్తి పద్మారావు

---

రచయిత శ్రీకాకుళం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు)లో తెలుగు విభాగాధిపతి

మండలి ఫౌండేషన్

# తెలుగు జాతీయగీత రచనల పోటీ ఫలితాలు

## మండలి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ మండలి బుద్ధప్రసాద్ ప్రకటన

**తెలుగుజాతి మహోన్నతను, తెలుగు భాష తియ్యందనాన్ని చాటే విధంగా తెలుగువారిలో జాతీయాభిమానం ఉప్పొంగేలా మండలి ఫౌండేషన్ ద్వారా గీత రచనలను ఆహ్వానించాం.ఈ ఆహ్వానానికి స్పందించి పెద్ద ఎత్తున 285 గేయాలు రావడం ఆనందించవలసిన విషయం. రచయితలకు అభినందనలు, న్యాయ నిర్ణేతలకు అభినందనలు**

**విజేతలు:**

**ప్రథమ: కృష్ణానదీ గలగలలో....... శ్రీదేవి శ్రీకాంత్ ..... బోట్స్వానా**
**ద్వితీయ: విరబూసిన మల్లె వనం... వై.హెచ్.కె.మోహనరావు.... పిడుగురాళ్ళ**
**తృతీయ: ఆంధ్రభూమికి వందనం....చిటిపోలు వెంకటరత్నం.... . గుంటూరు**

**ప్రత్యేక పురస్కారాలు**

**1. స్వచ్ఛ మైన పునుగు ......... రాంభట్ల నృసింహ శర్మ..... విశాఖపట్నం**
**2. తెలుగు తల్లికి వందనం చేద్దాం .. బులుసు వెంకటేశ్వర్లు ..... చిట్టి వలస - విశాఖపట్నం**
**3. పాలేటి చూలి ......... వలివేటి వెంకట శివరామకృష్ణమూర్తి .. మంగళగిరి**
**4. కళల పందిరి తెలుగు......... డా.మల్లేపూడి రవిచందర్ ..... హైదరాబాద్**
**5. సాటిలేని మేటి భాష ......... పల్లి నల్లనయ్య ..... విశాఖపట్నం**
**6. తెలుగుజాతికి వందనం ......... డా.రాధాశ్రీ ..... హైదరాబాద్**

న్యాయ నిర్ణేతలు: డా.బూదాటి వెంకటేశ్వర్లు, డా. టి.గౌరీ శంకర్, డా.గుడిసేవ విష్ణుప్రసాద్